క్లుప్తంగా

కెరీర్ కౌన్సెలింగ్ సెల్ ప్రారంభోత్సవం



మాట్లాడుతున్న వినోద్ భట్

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరం మురకంబట్టు అపోలో కళాశాలలో సోమవారం కెరీర్ కౌన్సెలింగ్ సెల్‌ను ప్రారంభించారు. వైస్ చాన్స్‌లర్ వినోద్‌భట్ మాట్లాడుతూ సాంకేతిక అభివృద్ధి యుగంలో విద్యార్థులు నైపుణ్య సముపార్జనకు కృషిచేయాలన్నారు. నేటి పోటీతత్వ సమాజంలో కెరీర్ ఎంపిక కీలకమైందని చెప్పారు. ఇందులో భాగంగానే విద్యార్థుల మార్గదర్శకం కోసం సెల్ ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సెల్ చైర్ పర్సన్‌రామయ్య, పోతురాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

శుభ్రతతోనే ఆరోగ్యం



వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ లోహిత్ చెంగల్‌రాయన్

బంగారుపాళెం: పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని తుంబకుప్పం పీహెచ్‌సీ డాక్టర్ లోహిత్‌చెంగల్‌రాయన్ అన్నారు. స్థానిక ఎస్టీ రెషిడెన్షియల్ స్కూల్‌ను సోమవారం డాక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో పరిసరాలను పరిశీలించారు. వంటగది, తాగునీటి ట్యాక్, బాత్‌రూమ్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులకు డెంగ్యూ, మలేరియా, డయేరియా తదితర జబ్బులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు దగ్గు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉండేలా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్ చూడాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ రమేష్‌బాబు, సూపర్‌వైజర్ రమాదేవి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లకు 42 మంది ఎంపిక



నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

బంగారుపాళెం: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 42 మంది ఆపరేషన్లకు ఎంపికైనట్లు నిర్వాహకుడు మురళీకృష్ణ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్, చెన్నై శంకర్ నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య శిబిరానికి విచ్చేసిన 90 మంది కంటి జబ్బు రోగులకు పరీక్షలు నిర్వహించారు. అందులో 42 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. ఎంపికైన వారిని చెన్నైకి తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి, మందులు, కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఆటిజం విధానాలపై వర్క్‌షాప్



వర్క్‌షాప్‌లో విద్యార్థులు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరం మురకంబట్టులోని అపోలో మెడికల్‌కాలేజీలో సోమవారం పాలివగల్ థెరపీ అండ్ ఇట్స్ క్లినికల్ ఇంప్లికేషన్ ఇన్ ఆటిజం విధానాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్ రిసోర్స్ పర్సన్ లోకనాథం, గురుస్వామి థెరపీ విధివిధానాలపై వివరించారు. చిన్న పిల్లల్లో వచ్చే వ్యాధుల్లో ఆటిజం, న్యూరో డెవలప్‌మెంటల్ వ్యాధులను నివారించగలన్నారు. వయసుకు తగ్గట్టు పిల్లల్లో రావాల్సిన మానసిక పరమైన ఎదుగుదల ఆరకుండా ఉండే పరిస్థితినే ఆటిజం అంటారని చెప్పుకొచ్చారు. అనంతరం విద్యార్థులు రిసోర్స్ పర్సన్‌లను సత్కరించారు.

విద్యుత్ పనుల పరిశీలన



విద్యుత్ పనులు పరిశీలిస్తున్న ఈఈ మునిచంద్ర

చిత్తూరు కలెక్టరేట్ : నగర సరిహద్దులోని పూనేపల్లి సమీపలంఓ నిర్మిస్తున్న టిడ్కో ఇళ్ల వద్ద విద్యుత్ పనులను ట్రాన్స్‌కో అర్బన్ ఈఈ మునిచంద్ర సోమవారం పరిశీలించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడ్కో గృహాల వద్ద విద్యుత్ పనులను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. త్వరితగతిన విద్యుత్ లైన్ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు.

గుడిపాల: వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న విజయానందరెడ్డి



ఐరాల: వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సునీల్‌కుమార్, నాయకులు



యాదమరి: కేక్ కట్ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి



వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

- పార్టీ కోసం సైనికుల్లా పనిచేస్తాం
- చిత్తూరులో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, విజయానందరెడ్డి
- అన్ని మండలాల్లో ఘనంగా వైఎస్సార్ జయంతి

చిత్తూరు కలెక్టరేట్ : ప్రజల సంక్షేమం కోసం దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జి విజయానందరెడ్డి అన్నారు. వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలో అట్టహాసంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదట కొంగారెడ్డిపల్లిలోని డీసీసీబీ ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అక్కడి నుంచి జెడ్పీ వరకు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీ చేశారు. జెడ్పీలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, అక్కాచెల్లెమ్మలకు సున్నావడ్డీ, ఆరోగ్య శ్రీ వంటి అనేక పథకాలు వైఎస్సార్ ప్రారంభించినవేనని చెప్పారు. ఆయన పాలనలో ప్రతి కుటుంబానికీ రెండు సెంట్ల భూమి ఇచ్చి ఇళ్లు నిర్మించి పేదలను ఆదుకున్నారని పేర్కొన్నారు. అలాంటి మహానేత ప్రస్తుతం లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసి మేలు చేశారన్నారు. వైఎస్సార్ శ్రేణులకు తాము అండగా ఉంటామని చెప్పారు. చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జి విజయానందరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ భౌతికంగా ప్రస్తుతం లేకపోయినా ఆయన ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. భావితరాలకు బాధ్యతను గుర్తు చేసే వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. టీడీపీ చేస్తున్న భౌతికదాడులకు ఏ మాత్రం భయపడకుండా పార్టీ బలోపేతానికి కృషి చేసి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెంటే సైనికుల్లా ఉంటామని పేర్కొన్నారు. అధికార పార్టీ చేసే తప్పులను ఎత్తి చూపిస్తూ ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని చెప్పారు. నగర డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వైఎస్సార్ జయంతి వేడుకలు పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలన్నారు. హామీలు నెరవేర్చకపోతే కచ్చితంగా ప్రజల వైపు నిలబడి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వైఎస్సార్ జయంతి రోజు నుంచే తదుపరి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మహిళా మాజీ అధ్యక్షురాలు గాయత్రీదేవి మాట్లాడుతూ వైఎస్సార్ దూరమై ఏళ్లు గడుస్తున్నా ఆయన చేసిన సేవలు పేదలకు గుర్తుండిపోయాయని తెలిపారు. సంక్షేమ పథకాలకు ప్రజలు అవసరమని చాటి చెప్పిన గొప్ప మనిషి వైఎస్సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, మాజీ చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లీనారెడ్డి, గుడిపాల, రూరల్ పార్టీ అధ్యక్షులు జనార్దన్, త్యాగ, నగర యువత అధ్యక్షులు మనోజ్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు భాగ్యలక్ష్మి, అను, చందు, టిమ్ము, కేపీ శ్రీధర్, నారాయణ, హరిణిరెడ్డి, మధురెడ్డి, అంజలిరెడ్డి, ప్రతిమారెడ్డి, శరవణ, రూపేశ్ తదితరులు పాల్గొన్నారు.



బంగారుపాళెం: అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వైఎస్సార్ ఆశయాలను కొనసాగిద్దాం

గుడిపాల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ విజయానందరెడ్డి అన్నారు. మండలంలోని శ్రీరంగంపల్లెలో భారీకేక్‌ను కట్‌చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్, మండల నాయకులు మణి, సుధాకర్‌నాయుడు, రజినీకాంత్, మధుసూదన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, డానియల్, బాబు, యోవాన్, చిట్టిబాబు, సాయిక్రిష్ణ, సుశేంద్రా, బాబురెడ్డి, ఆల్బర్ట్, విజయ్ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు రాజన్న

బంగారుపాళెం: పేదప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా రాజన్న వెలుగొందుతున్నారని మాజీ ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. స్థానిక ముత్యాలమ్మ ఆలయం వద్ద రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. జెడ్పీమాజీ చైర్మన్ కుమార్‌రాజా, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్ వైఎస్సార్ అందించిన సేవలను గుర్తుచేశారు. అనంతరం అన్నదానం చేశారు. సర్పంచులు మాలతి, ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, భారతి, ఉపసర్పంచ్ కామరాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శరత్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, కురబ, వడ్డెర, ఈడిగ కార్పొరేషన్ల రాష్ట్ర మాజీ డైరెక్టర్లు అమరనాథ్, మొగిలీశ్వర్, ఎల్లప్ప, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, మండల యువత అధ్యక్షుడు జగదీష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజ, నాయకులు అరుణామల్‌రెడ్డి, థామస్, గోవిందరాజులు, మంజునాథ్ సుధాకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పలువురు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కరిడివారిపల్లెలో..

మండలంలోని కరిడివారిపల్లెలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. సర్పంచ్ ఆశా, రాజేష్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, చంద్రకాంత్, బాబు, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతి వేడుకలు

తవణంపల్లె: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు సి.హరిరెడ్డి, ఎంపీపీ ప్రతాప్‌సుందర్‌రాయల్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అరగొండ కొత్త బస్టాండులో పార్టీ నాయకుడు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి గజమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేశారు. మత్యం క్రాస్, మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గాంధీబాబు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎగువ మత్యం, వెంగంపల్లెలో స్థానిక పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రమణారెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, రవిరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, మధుకుమార్, ఉమామహేశ్వరరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, భూపతినాయుడు, భాస్కర్‌నాయుడు, పార్థసారథి రెడ్డి, సందీప్‌రెడ్డి, మురుగన్, డేవిడ్, ఉమాపతి, యుగంధర్‌రెడ్డి, వాసుయాదవ్, పాలాక్షిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, దూర్వాసులు రెడ్డి, పట్టాభిరెడ్డి, దామోదరం, కుమార్, చిట్టిబాబు, బాబురెడ్డి, గిరిరెడ్డి, పార్టీ అనుబంధసంస్థ ప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

ఐరాల: రైతు బాంధవుడు వైఎస్సార్ అని పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని చిన్నవెంకటంపల్లె సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో వైఎస్సార్ చిత్రపటానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ మోహన్, ఎంపీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నేతలు చలపతిరెడ్డి, పూజారి మోహన్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, గణేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, చిన్నారెడ్డి, సుధీర్, రామచంద్ర, భానుప్రకాష్‌రెడ్డి, కరుణాకర్ నాయుడు, రామచంద్రా, హారూన్, రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘనంగా నివాళి

పూతలపట్టు: మండలంలోని పి.కొత్తకోటలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు రాజారత్నంరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు సమర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తలపులపల్లి బాబురెడ్డి, పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ కుమారి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ దేవిక, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, మురళీకృష్ణ, నాయకులు అమరనాథ్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, మణి, షణ్ముగం, ఖాదర్, బాలాజీ పాల్గొన్నారు.

జెడ్పీ వైస్ చైర్మన్ నివాళి

దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి సేవలు మరువలేనివని జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి అన్నారు. యాదమరిలోని పార్టీ కార్యాలయం ఎదుట రాజశేఖరరెడ్డి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళు అర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఎంపీపీ సురేష్‌బాబు, వైస్ ఎంపీపీలు రవి, హరినాథరెడ్డి, మనోహర్, చిన్నబ్బ, వాసు రెడ్డి, మనోహర్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.







బంగారుపాళెం: కరిడివారిపల్లెలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు, బంగారుపాళెం: రాజశేఖరరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, తవణంపల్లె: వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కార్పొరేషన్‌లో గ్రీవెన్స్‌కు పలు ఫిర్యాదులు

చిత్తూరు అర్బన్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అందే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ×ప్రజా సమస్యల పరిష్కార వేదిక్ష కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ప్రజల నుంచి అందిన వినతులపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఫిర్యాదులపై క్షేత్ర పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇదే సమయంలో గతంలో అందిన వినతులు, కలెక్టరేట్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, మునిసిపల్ ఇంజనీరు గోమతి, ప్రజారోగ్యశాఖ అధికారి డా.అనిల్ కుమార్ నాయక్, విభాగాల అధికారులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు వింటున్న కమిషనర్ అరుణ

గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు

ఐరాల: వర్షాకాలం కావడంతో గ్రామాల్లో మంగళవారం నుంచి రెండు వారాల పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహించాలని ఎంపీడీఓ వెంకటేశు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలతో పారిశుధ్యంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఎంపీడీఓ మాట్లాడుతూ వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగీ, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. గ్రామాల్లో చెత్త కుప్పలు, దిబ్బలను తొలగించాలని సూచించారు. నీటి కుళాయిల వద్ద బ్లీచింగ్ చల్లడం, లీకేజ్ పైప్‌లైన్లను గుర్తించి మరమ్మతులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భవనాల పరిసరాలు శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు దోమల మందు స్ప్రే చేయించాలన్నారు. సంబంధిత కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులతో పాటు సచివాలయ సిబ్బంది ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విధిగా పాల్గొనాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ కుసుమకుమారి పాల్గొన్నారు.

ఉచితంగా ఇంటివద్దే వైద్యం

గుడిపాల: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రజలకు పైసా ఖర్చులేకుండా, సమయం వృథా కాకుండా ఇంటివద్దే వైద్యసేవలు అందుతున్నాయని బొమ్మసముద్రం పీహెచ్‌సీ డాక్టర్ అనూష తెలిపారు. మండలంలోని 197రామాపురంలో సోమవారం ఆమె ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శిబిరం ఏర్పాటుచేసి ఓపీ(అవుట్ పేషెంట్) సేవలందించారు. 65 మందికి వివిధ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులతో మంచంపైన ఉన్న రోగులకు వైద్య పరీక్షలు చేశారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సరస్వతి, దివ్య, శశి, అనురాధ, అశ్విని పాల్గొన్నారు.



వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ అనూష

క్షతగాత్రులకు అత్యవసర వైద్యం



న్యూరో సర్జన్ కల్యాణ్‌బాబు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తులకు అమ్మ హాస్పిటల్లో అత్యవసర వైద్యం అందిస్తామని ఆస్పత్రి నిర్వాహకులు, న్యూరో సర్జన్ కల్యాణ్‌బాబు అన్నారు. చిత్తూరు నగరం కొత్త బస్టాండు సమీపంలోని అమ్మ హాస్పిటల్లో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య అధికమవుతోందన్నారు. ఈ ప్రమాదాల్లో గాయపడి చాలా మంది అత్యవసర వైద్యం కోసం వేలూరు, తిరుపతి వంటి ప్రాంతాలకు వెళుతున్నారని, సకాలంలో వైద్య సేవలు అందక పలువురి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. అలాంటివారికి అత్యవసర వైద్యాన్ని అమ్మ ఆస్పత్రిలో అందిస్తున్నామన్నారు. ఈ వైద్య సేవలను చిత్తూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కాణిపాకం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని సోమవారం చిత్తూరులో ఆ పార్టీ ముస్లిం, మైనారిటీ విభాగం నాయకులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంచిపెట్టారు. గంగనపల్లె కూడలిలో ఉన్న పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో అభాగ్యులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు ఆనూ, మైనారిటీ నాయకులు చాంద్‌బాషా, ఇమ్రాన్, మస్తాన్, కౌసర్, నౌషాద్ పాల్గొన్నారు.

గ్రామీణులకు మెరుగైన విద్య అందించాలి

తవణంపల్లె: గ్రామీణ పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ ఆదేశించారు. ఆయన సోమవారం తవణంపల్లె హైస్కూల్లో విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తుందని వివరించారు. విద్యాభివృద్ధిలో భాగంగా విద్యా కమిటీలు చక్కగా పని చేయాలని సూచించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్‌లు అందిస్తామని హామీ ఇచ్చారు. భవిత ఉపాధ్యాయులు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మండలంలోని ప్రజలు పలు సమస్యలపై వినతులను సమర్పించారు. మండలంలో పేద విద్యార్థులకు సౌకర్యంగా బాలుర, బాలికల వసతి గృహాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఎంఈఓ త్యాగరాజులు రెడ్డి కోరారు. అరగొండ హైస్కూల్లో, తవణంపల్లెలో బాలికలకు జూనియర్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) మంజూరు చేయాలని ఎంఈఓ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే నోబుల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్‌టీఏ) క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీవైఈఓ చంద్రశేఖర్, ప్లానింగ్ కో–ఆర్డినేటర్ జయప్రకాష్, ఎంఈఓలు త్యాగరాజులు రెడ్డి, హేమలత, నాగేశ్వరరావు, రమేష్ బాబు, రుష్యేంద్రబాబు, వాసుదేవన్, మధు సూదన్‌రెడ్డి, రుక్మిణమ్మ, హెచ్‌ఎం దేవరాజులు రెడ్డి, టీచర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

ఆక్రమణల తొలగింపు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని చర్చివీధిలో ఫుట్‌పాత్‌పై వెలసిన ఆక్రమణలను పోలీసులు తొలగించారు. చర్చి వీధి నుంచి ప్రభుత్వ ఆస్పత్రి వరకు ఉన్న ఫుట్‌పాత్‌ను కొందరు వ్యాపారులు ఇష్టానుసారంగా ఆక్రమించుకున్నారు. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అత్యవసరవేళ అంబులెన్సులు ఆస్పత్రికి వెళ్లాలన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో కార్పొరేషన్ అధికారులతో కలిసి, పోలీసులు సోమవారం ఇక్కడి ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను తొలగించారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

ఐరాల: మండలంలోని పాతపాళ్యం దళితవాడకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త సుధాకర్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ గ్రామానికి చేరుకుని సుధాకర్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అర్జీల వెల్లువ

పూతలపట్టు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి నిర్వహించిన ప్రజా సమస్యల పరి ష్కార వేదికకు అర్జీలు వెల్లువెత్తాయి. రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో తహసీల్దార్‌కు విన్నవించారు. డీటీలు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అవసరం

తవణంపల్లె: గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారులు ప్రియాంక, వినయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని పల్లెచెరువు, గోవిందరెడ్డిపల్లెలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ప్రియాంక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలిచ్చారు. బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేయించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ప్రియాంక